బాలమిత్ర , 1-9-1986, పుట : 28, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## రాజయ్య తెలివితేటలు

ఒకసారి రాజయ్యకు ఓ అకాశరామన్న ఉత్తరం వచ్చింది. అందులో "ఏయ్ రాజయ్యా, నువ్వు కోళ్ళను దొంగతనం చెయ్యటం మానకపోతే, ఆ కారణంగా నీ ప్రాణాలమీదికి తెచ్చుకుంటావు - జాగ్రత్త! ఏమాత్రం నీకు బ్రతకాలని కోరికవున్నా, కోళ్ళను దొంగిలించడం మానేయాలి!

ఇట్లు

నీ శ్రేయోభిలాషి ....

ఈ ఉత్తర్ణ చూసి రాజయ్య ఆశ్చర్యపోయి, వెర్రి ఆవేశంతో వెనువెంటనే పలీసుస్టేషన్‌కి వెళ్ళి ఫిర్యాదు దాఖలుచేశాడు. పోలీసు ఇన్‌స్పెక్టర్ ఆ ఉత్తరం చదివి, "అయితే, నీవు నీ నేరం ఒప్పుకుని లొంగిపోతున్నావా!" అన్నాడు. లేదన్నాడు రాజయ్య.

"అయితే దీన్ని గురించి మీ కెందుకింత ఆలోచన - ఆవేశం? నిశ్చింతగా ఉండండి!" అన్నాడు ఇన్‌స్పెక్టర్!

నిశ్చింతగా ఎలా ఉండమంటారండీ? ఈ ఉత్తరం వ్రాసిందెవరో తెలిస్తేకదా - యింకముందయినా నేను కోళ్ళను దొంగతనం చేయటం మానలా - వద్దా అన్న సమస్య తేలేది"! అన్నాడు గంభీరంగా ముఖం పెట్టి.

రాజయ్య తెలివికి ఆశ్చర్యపోయాడు పోలీసు ఇన్‌స్పెక్టర్!